RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మార్చి : 04 మంగళవారం సంపుటి : 29 సంచిక : 54


2లో

## ఎస్సీ బాలికల వసతి గృహాన్ని పరిశీలించిన బిజెపి బృందం

## ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూమి స్వాధీనం




### - హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన తహసిల్దార్

అగ్ని న్యూస్, మార్కాపురం (మార్చి 03):

ప్రభుత్వ ఆధీనంలో ఉన్న వాగు పోరంబోకు భూమి ని కొందరు కబ్జాదారులు రాజకీయ అండదండలతో ఆక్రమించుకుని అనుభవం లో ఉన్నారు. ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన రెవెన్యూ సదస్సు లో గ్రామస్తులు ఈ కబ్జా వ్యవహారం అధికారులకు ఫిర్యాదు చేశారు.దీంతో అధికారులు ఆ భూమిని స్వాధీనం చేసుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలం లోని వేములకోట గ్రామం నందు గత డిసెంబర్ నెలలో నిర్వహించిన రెవిన్యూ సదస్సు వేములకోట గ్రామస్తులు సర్వే నెంబర్ 982 నందు ఎ. 101.69 సెంట్లు 2లో

## మసీదు కు తండ్రి..భర్త ఆయనే అంటూ

## పంచాయితీ కార్యదర్శి ధృవీకరణ


గ్రామ పంచాయితీ - కందులాపురం

కందులాపురం గ్రామ పంచాయితీ ఏ రియా లో 7 వ వార్డు ఇంటి నెంబరు ---------- గల ఇల్లు శ్రీ / శ్రీమతి ---------- తండ్రి / భర్త ---------- అను వారి పేరు మీద కలదు. వీరికివిద్యుత్ మీటరు ఇచ్చుటకు పంచాయితివారికి ఎలాంటి అభ్యంత రము లేదని తమరికి తెలియ జేయడ మైనది .

Panchayat Secretary
Grama Sachivalayam, Kandulapuram-2
Cumbum (Mdl), Prakasam (Dist)



- సోషల్ మీడియా లో వైరల్ గా మారిన ఉత్తర్వులు

అగ్ని న్యూస్,కంభం(మార్చి 03) :

ఆధునిక సమాజంలో ఎక్కడ లేని విధంగా ఓ మసీదు కు తాను తండ్రి లేదా భర్త గా ధృవీకరణ పత్రం తెచ్చుకుని విద్యుత్ కనెక్షన్ తెచ్చుకున్నాడు ఓ వ్యక్తి .కంభం మండలం కందులాపురం లో ఫైర్ స్టేషన్ వద్ద ఉన్న బిలాల్ మసీదు కు తను తండ్రి, లేదా భర్తగా 2లో

## శ్రీ పాతాళ నాగేశ్వర స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే అన్నా దంపతులు ప్రత్యేక పూజలు




అగ్ని న్యూస్, గిద్దలూరు (మార్చి 03):

మహా శివరాత్రి పండుగను పురస్కరించుకొని గిద్దలూరు పట్టణంలో వెలసిన ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీ పాతాళ నాగేశ్వర స్వామి ఆలయంలో గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా వెంకట రాంబాబు దంపతులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారికీ, ఏక రుద్రాభిషేకం, కుంకుమాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారి మాజీ ఎమ్మెల్యే అన్నా దంపతులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో శివాపురం ఆంజనేయులు, అన్నా రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మార్కండేశ్వర స్వామి వారి రథోత్సవం




- హర హర మహాదేవ అంటూ మార్మోగిన మార్కాపురం వీధులు



అగ్ని న్యూస్, మార్కాపురం (మార్చి 03):

పట్టణంలోని శ్రీ జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.సోమవారం స్వామివారు జగదాంబ సమేతంగా రథం పై పురవీధుల లో భక్తులకు దర్శనం ఇచ్చారు. అర్చక స్వాములు వరుణ్ తేజ్ శర్మ, ఆంజనేయ శర్మలు స్వామివారి ఉత్సవమూర్తులను నయనానందకరంగా అలంకరించారు.మేళతాళాలతో, వేదమంత్రాల నడుమ స్వామి వారి ఉత్సవ మూర్తులను బలిహరణ క్రతువు ముగిశాక రథంపై ప్రతిష్టించారు. అనంతరం విద్యుత్ దీపాల వెలుగులతో రథం పురవీధులలో విహరించింది.రథ దాతలు యిమ్మడిశెట్టి కోటయ్య కుమారుడు వెంకట సతీష్,వెంకట సుబ్బయ్య కుమారుడు వెంకట సుధాకర్,యిమ్మడిశెట్టి వెంకట రమణ, యిమ్మడిశెట్టి శ్రీనివాసమూర్తి రథంపై కూర్చొని ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఈదుల చెన్నకేశవ రెడ్డి పర్యవేక్షణలో సాగిన రథోత్సవం లో 2లో

## ఎస్సీ బాలికల వసతి గృహాన్ని పరిశీలించిన బిజెపి బృందం

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం(మార్చి 03): తర్లుపాడు రోడ్డు లో ఉన్న ఎస్సీ బాలికల వసతి గృహాన్ని, సోమవారం బిజెపి బృందం పరిశీలించి వారి సమస్యలు తెలుసు కున్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అభివృద్ధి కొరకు 30 లక్షల రూపాయల్లో కేటాయించిన పనులను పరిశీలించి, విద్యార్థులతో పాటు అల్పాహారం స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కంటిలోపం సమస్యలతో బాధపడుతున్నామని తెలుపగా, త్వరలో వైద్యులను తీసుకువచ్చి అన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తామని వార్డెన్ బెల్లంకొండ లక్ష్మీకి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ నెంబర్ శాసనాల సరోజిని, మార్కాపురం అసెంబ్లీ ఇన్చార్జికృష్ణారావు, ఏం చిన్నయ్య, డాక్టర్ కిరణ్, పట్టణ అధ్యక్షుడు పాదర్తి ఆంజనేయులు, మద్దెల లక్ష్మి, కామేశ్వరరావు, వాసవి ప్రియ, శివప్రసాద్,దేశ బోయిన శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూమి స్వాధీనం

మొదటి పేజీ తరువాయి

వాగు పోరంబోకు భూమి కలదని, అయితే సదరు వాగు ఆక్రమణ జరిగిందని ఫిర్యాదు చేశారు. పశువుల కు మేత బీడుగా ఉపయోగపడేలా చేసి, ఆక్రమణలు తొలగించమని అర్జీఇచ్చారు. సోమవారం మార్కాపురం తహశీల్దార్ కె.చిరంజీవి,వాగు పోరంబోకు లోని సుమారు 32 ఎకరాల భూమి ఆక్రమణలో ఉన్నట్లు గుర్తించి,ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చి చట్టప్రకారం తొలగించి ప్రభుత్వ స్వాదీనం చేసుకున్నారు. భూమి విలువ రూ. 3.20 కోట్లు ఉంటుందని తహసిల్దార్ తెలిపారు. వాగు పోరంబోకు లోకి ఎవరైనా ప్రవేశించిన యెడల చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక బోర్డు ను ఏర్పాటు చేశారు. ఆయనతో పాటు వీఆర్వో మాబు వలి, సచివాలయం సిబ్బంది స్వాధీన కార్యక్రమంలో పాల్గొన్నారు .

## మసీదు కు తండ్రి..భర్త ఆయనే అంటూ పంచాయితీ కార్యదర్శి ధృవీకరణ

మొదటి పేజీ తరువాయి

విద్యుత్ మీటరు కోసం పంచాయితీ కార్యాలయం నుండి ధృవీకరణ పత్రం తెచ్చుకున్నాడు. అంతే కాకుండా ఆ ధ్రువీకరణ పత్రం పై విద్యుత్ మీటరు కనెక్షన్ 42 112030.... గా డిసెంబరు నెలలో తెచ్చుకున్నాడు. అయితే ఈ విద్యుత్ కనెక్షన్ పై ఆ మసీదు పరిధిలోనీ స్థానికులు దీనిపై నిలదీశారు. విద్యుత్ మీటరు కోసం సదరు పంచాయితీ అధికారులు ఆయన మసీదుకు తండ్రీ లేదా భర్తగా ఎలా ధృవీకరణ చేసి పత్రాన్ని మంజూరు చేశారని ప్రశ్నిస్తున్నారు.మసీదు లో ఏ వస్తువు అయిన ఆ మసీదు పేరు మీద ఉండాల్సినదే. కేవలం దాని బాధ్యతలు నిర్వహించే కమిటీ వ్యక్తులు లేదా కమిటీ వివరాలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి అవి సదరు అధికారులకు వారి లేదా ఆ కమిటీ వివరాలు తెలుపుతారు.అంతే కానీ ఎవరి పేరు మీద ఏ ప్రార్థనాలయం ఉండకూడదు. అలాంటిది పంచాయతీ కార్యదర్శి నిర్వాకంతో ఏకంగా మసిదు కు తండ్రి,భర్త తయారయ్యాడని జనం చర్చించుకుంటున్నారు.

## వైభవంగా మార్కండేశ్వర స్వామి వారి రథోత్సవం

మొదటి పేజీ తరువాయి

కందుల వేణు గోపాల్ రెడ్డి, ఆలంపల్లి శ్రీనివాసరావు, మొద్దు వెంకటరెడ్డి,ఆలయ మాజీ ధర్మకర్త మద్దెల సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివార్ల రథోత్సవాన్ని కళ్ళారా తిలకించారు. కాయ కర్పూరం సమర్పించుకొని మొక్కులు తీర్చుకున్నారు. మార్కండేశ్వర స్వామి రథోత్సవం సందర్భంగా మార్కాపురం సిఐ సుబ్బారావు నేతృత్వంలో ఎస్ఐ లు సైదు బాబు, రాజమోహన్, పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ క్రమబద్ధీకరించి, రథోత్సవం ప్రశాంతంగా జరిగేలా బందోబస్తు చర్యలు చేపట్టారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు




అగ్నిన్యూస్,మార్కాపురం(మార్చి3): ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మార్చి 1 నుండి 8 వరకు నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా సాగుతున్నాయి. వారోత్సవాలలో భాగంగా సోమవారం బాల్య వివాహాలను నిర్మూలించడం అనే అంశంపై సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్ చేత మొదటి సంతకం చేయించారు. ఆడ బిడ్డ పేరు మీద మొక్క నాటడం,కాండిల్ ర్యాలీ, పుట్టినరోజు వేడుకలు నిర్వహించటం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ బి. సుశీలాదేవి, సూపెర్వైజర్స్, ఎం బుజ్జి, కె రవి కుమారి,కే రమాదేవి లతో పాటు అంగన్వాడీ కార్యకర్తలు, మత పెద్దలు పాల్గొన్నారు.

# వీధి కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడండి

### - తహశీల్దార్ కు వినతి




అగ్ని న్యూస్,కంభం రూరల్ (మార్చి 03): మండలం లోని కందులాపురం వీధి కుక్కలు, పిచ్చి కుక్కలు పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, పిల్లలపై, వృద్ధులపై, వాహనాలపై వెళ్లే వారిపై అతి దారుణంగా దాడి చేసి గాయపరుస్తు ప్రమాదాలకు కారణమవుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రజలు పనులపై బయటకు వెళ్లాలంటే వీధి కుక్కల దెబ్బకు హడలెత్తి పోతున్నారని వెంటనే వాటి బెడద నుండి ప్రజలకు విముక్తి కల్పించాలని షెడ్యూల్డ్ క్యాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు కే చెన్న కేశవరావు, తహశీల్దార్ కిరణ్ కు వినతి పత్రం అందజేశారు. గతంలో కూడా కుక్కల బెడదపై గ్రీవెన్స్ లో అర్జీ ఇవ్వడం జరిగిందని అయినప్పటికీ ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఇప్పటికైనా కుక్కల బెడద పై చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆయన కోరారు.

## జగనన్న సేవకులను ఘనంగా సన్మానించిన మండల నాయకులు



అగ్ని న్యూస్,పెద్దారవీడు (మార్చి 03): ఇటీవల కాలంలో వైయస్సార్ పార్టీ అధ్యక్షులు వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆశీస్సులతో యర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గ, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు గా నియమితులైన జిల్లా అధికార ప్రతినిధి ఏలూరు వెంకట నారాయణరెడ్డి, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు వెన్నా శివ కృష్ణారెడ్డి, దివ్యాంగుల నియోజకవర్గం అధ్యక్షులుగా గుర్రం ముత్యాలయ్య యాదవ్ నియమించిన సందర్భంగా వారిని వైసీపీ నాయకులు పూల దండలతో సన్మానించి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా మీద నమ్మకంతో జిల్లా నియోజకవర్గ బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు వైయస్సార్ పార్టీని జిల్లా, నియోజకవర్గంలో మరింత బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దారవీడు వైస్ ఎంపీపీ గుండారెడ్డి వెంకటేశ్వరరెడ్డి,మండల పార్టీ ఉపాధ్యక్షులు తోకల ఆవులయ్య యాదవ్, ఏరువ శేష. సేనారెడ్డి, మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు పాలగిరి వెంకట రామాంజిరెడ్డి,సర్పంచ్ గుడ్డెపోగు రమేష్, గుమ్మా అంకయ్య ,చలిబిండి నారాయణరెడ్డి,తోకల సత్యనారాయణ, మారంరెడ్డి శివారెడ్డి,పోడతరుపు గంగూలీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలకు వ్యతిరేకంగా తల్లుల చే ప్రతిజ్ఞ



అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 03): పట్టణం లోని గాంధీ బజార్ అంగన్వాడి కేంద్రం వద్ద సోమవారం తల్లుల చే బాల్య వివాహాలు జరిపించమని, బాల్యవివాహాల కు వ్యతిరేకంగా తల్లులచే అంగన్వాడీ కార్యకర్త పద్మావతి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గాంధీ బజార్ మహిళలు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.






## ప్రొటో కాల్ గురించి తెలుసుకుని మాట్లాడండి



### - విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులపై మండిపడ్డ కుందూరు ఉమా

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (మార్చి 03): ప్రోటో కాల్ అంటే ఏమిటో కూటమి నాయకులు తెలుసుకోని మాట్లాడాలని పుల్లలచెరువు మండల వైసిపి నాయకులు సోమవారం విలేఖరుల సమావేశంలో మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా వారి స్థాయిని మించి మాట్లాడడం అంతమంచిది కాదని, వారి స్థాయికి తగినట్టుగా మాట్లాడాలని వారు హెచ్చరించారు. కోతికి చిక్కింది కొబ్బరి చిప్ప అన్నట్లు గా మైకు దొరికింది కదా అని మా ఎమ్మెల్యే ని నోటికి ఏది వస్తే అది మాట్లాడితే ఊరుకోబోమని వారు హెచ్చరించారు. నియోజక వర్గంలో మీరు చేసిన అభివృద్ధి ఎంతో చూపించే దమ్ముందా అంటూ మండి పడ్డారు. అసలు ప్రొటో కాల్ అనేది ప్రజల చేత ఎన్నుకోబడిన ఎమ్మెల్యేకా, లేక ఓడిపోయిన వ్యక్తికా ముందు అది తెలుసుకోండి అన్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చి 9 నెలలు కావస్తున్నా మీరు వెలగ బెట్టింది ఏమీ లేదని తెలుసుకోండి అని అన్నారు. విలేకరుల సమావేశంలో పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు వద్దు అంటూ ర్యాలీ




అగ్ని న్యూస్,తర్లుపాడు (మార్చి 03): మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామం లో అంగన్వాడీ టీచర్స్ బాల్య వివాహాలపై ర్యాలీ నిర్వహించారు. బాల్యం లో బాలికలకు వివాహం చేస్తే పెళ్లైన తర్వాత అమ్మాయి ప్రపంచం నాటకీయంగా ఇరుకుగా మారుతుందని, బాల్య వధువులు వారి కుటుంబం, స్నేహితులు, సమాజాల నుండి ఒంటరిగా ఉంటారనీ తెలిపారు.అంతేకాక హింస, దుర్వినియోగం, దోపిడీ, చిన్న వయస్సులోనే వివాహం చేసుకునే అమ్మాయిలు తరచుగా పిల్లలుగా ఉన్నప్పుడు గర్భవతి అవుతారని వారి స్వంత శ్రేయస్సు, వారి పిల్లల శ్రేయస్సుకు చాలా ప్రమాదాలు ఉంటాయని తెలిపారు. బాల్య వివాహాలకు, బడి మానేసిన వ్యక్తి, 18 ఏళ్ల లోపు వివాహం చేసుకున్న బాలికలు తమ తోటివారి కంటే పాఠశాలకు వెళ్లే అవకాశం తక్కువగా ఉంటుందని, పాఠశాల మానేసిన బాలికలు వివాహం చేసుకునే అవకాశం ఎక్కువగా ఉంటుందని బాల్యం లో పిల్లలను బడికి, కళాశాలకు పంపివ్వాలని అన్నారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్స్ శ్రీధర పద్మావతి, లలిత, సత్యనారాయణమ్మ, గాలి శివ అచ్చుమ్మ, నాసరమ్మ,తదితర మహిళలు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## రథోత్సవం సందర్భంగా అల్పాహారం వితరణ







అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 03): శ్రీ జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి వారి రథోత్సవం  (శివాలయం) సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కాపురం లోని దోర్నాల సెంటర్ లో మార్కాపురం రెడ్డి సంక్షేమ సేవా సంఘం నియోజకవర్గ కన్వీనర్ గుంటక సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఆర్య వర్త డెవలపర్స్ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్మెంట్ 162 ఫ్లాట్స్, మంగళగిరి ఎన్ ఆర్ ఐ హాస్పిటల్ వారి సహకారంతో సోమవారం అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ఇలాగే అనేక కార్యక్రమాలతో రెడ్డి సంక్షేమ సేవా సంఘం ముందుకు తీసుకు వెళ్తూ మరి 10, 15 రోజుల్లో చలివేంద్రం కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఎండాకాలంలో మార్కాపురం పట్టణ, పరిసర ప్రాంతాల నుంచి వచ్చే  ప్రజలందరికీ దాహార్తి తీర్చేందుకు మినరల్ వాటర్ తోటి ఒక చలివేంద్రం ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు.  ఈరోజు కార్యక్రమానికి మార్కాపురం శాసనసభ్యులు కందుల  నారాయణరెడ్డి తండ్రి కందుల నారాయణరెడ్డి, శివాలయం ఈవో చెన్నకేశవరెడ్డి, మాలపాటి వెంకట్ రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం టౌన్ అధ్యక్షులు తిరుమలరెడ్డి రామ్ రెడ్డి, మండల అధ్యక్షుడు కుందూరు రమణా రెడ్డి, కర్ణ వెంకట నరసింహారెడ్డి, బట్టగిరి శివారెడ్డి, వెన్న వెంకటరెడ్డి, గోరంట్ల చిన్న వెంకటరెడ్డి ఆర్ వి సుబ్బారెడ్డి, దొండెటి వెంకటేశ్వర్ రెడ్డి ,చిట్టి రెడ్డి నరసింహారెడ్డి, ఏ. హనుమారెడ్డి, బత్తుల వెంకటరెడ్డి, చదలవాడ రామ్ రెడ్డి, కందుల లక్ష్మిరెడ్డి, కుందూరు సుబ్బారెడ్డి, గోగిరెడ్డి వెంకట్ నారాయణ రెడ్డి, రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సైడ్ కాల్వలో పడి వ్యక్తి మృతి



అగ్ని న్యూస్,మార్కాపురం(మార్చి 03) : పట్టణం లోని దత్త సాయి గుడి దగ్గర సోమవారం ప్రమాదవశాత్తు సైడ్ కాలువలో జారిపడి తాడి వెంకటేశ్వర్లు అనే వ్యక్తి మృతి చెందాడు. ఇది గమనించిన స్థానికులు కాలువలో పడిన వ్యక్తి ని బయటకు తీశారు. ఈ లోపు నే అతను మృతి చెందారు అని వారు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## అనకాపల్లి నియోజకవర్గ జనసేన సమన్వయకర్త గా కాశీనాథ్



అగ్ని న్యూస్, మార్కాపురం (మార్చి 03): జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ నెల 14 వ తేదీన పిఠాపురంలో నిర్వహించే ఆవిర్భావ సభకు అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్తగా జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జి ఇమ్మడి కాశీనాథ్ ని నియమించారు. సోమవారం ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందినట్లు స్థానిక పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నాపై నమ్మకం ఉంచి ఇచ్చిన ఎలాంటి బాధ్యత అయినా సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు. తనకు ఇంతటి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్, మనోహర్ లకు కాశీనాథ్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఆప్కాస్ రద్దు నిరసిస్తూ మున్సిపల్ కార్మికుల చలో విజయవాడ



అగ్ని న్యూస్, మార్కాపురం (మార్చి 03): ఆప్కాస్ రద్దు ను నిరసిస్తూ మునిసిపల్ కార్మికులు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా ఈనెల 5 వ తేదీ న చలో విజయవాడ కార్యక్రమం కు పిలుపు ఇచ్చారు. ఏపీ మున్సిపల్ వర్కర్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో ఈ మేరకు సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి డీకేయం రఫీ మాట్లాడుతూ ప్రైవేట్ ఏజెన్సీలకు మున్సిపల్ కార్మికులను అప్పజెప్పే విధానాలు మానుకోవాలని, మున్సిపల్ కార్మికుల సమస్యలు ఇచ్చిన హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం పరిష్కరించాలని, గత సమ్మె కాలం జరిగిన ఒప్పందాలకు జీవోలు వెంటనే ఇవ్వాలని, మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు పెంచాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలను మున్సిపల్ కార్మికులకు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం వస్తే  మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని  చెప్పినవారు, ఉన్న కొద్దిపాటి ఉద్యోగ భద్రతను ఆప్కాస్ ను రద్దు చేస్తామని చెప్పటాన్ని ఆయన ఖండించారు. మున్సిపల్ కార్మికులను వెంటనే రెగ్యులర్ చేయాలని ప్రభుత్వానికి తెలియజేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈనెల 5న చలో విజయవాడ మహా ధర్నా జరుగుతున్నదని మహా ధర్నాకు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.



# పాఠశాలకు కుర్చీలు బహుకరణ




అగ్ని న్యూస్,కంభం(మార్చి 03): మండలంలోని జంగంగుంట్ల జడ్పీ ఉన్నత పాఠశాలకు 10 వ తరగతి 1994-95 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సోమవారం 30 వేల రూపాయల విలువైన కుర్చీలను బహుకరించారు.విద్యార్థుల స్టడీ అవర్ సమయంలో నేల చదువుల సమస్యను అధిగమించేందుకు కుర్చీలను అందచేసినట్లు పూర్వ విద్యార్థులు తెలియచేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గని.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సహకారం అపూర్వమని, అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో 1994-95 సంవత్సరం 10 తరగతి బ్యాచ్ విద్యార్థులు కాశీశ్వరరెడ్డి,ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి,గ్రామపెద్దలు పాపిరెడ్డి,బాలిరెడ్డి, వెంకటరెడ్డి,ఉపాధ్యాయులు బి. పిచ్చి రెడ్డి, జాన్, కాంతారావు నాయక్,జ్యోతి,పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శ్రీనివాసులు పాల్గొన్నారు.



# రామకోటయ్య పై చర్యలు తీసుకోవాలి

## - ఎస్ఐ కి ఫిర్యాదు చేసిన అచ్యుత సుజాత

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(మార్చి 03):పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నా భర్త అచ్యుత ఆదినారాయణ కు, అతని అన్న రామకోటయ్య కు ఇద్దరి హక్కుతో ఉన్న షాపును నా ప్రమేయం లేకుండానే రామకోటయ్య తెరవడం పట్ల ఆదినారాయణ బార్య సుజాత సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. నా భర్త చనిపోవడంతో, తనకు చెప్పకుండా షాపు తెరవడం పట్ల ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అతనిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని, అన్నదమ్ముల వాటాల తో ఉన్న షాపును నా భర్త చనిపోయిన తర్వాత నాకు హక్కు ఉంది అని అన్నారు. అప్పట్లో పోలీస్ స్టేషన్లో కంప్లెంట్ ఇవ్వగా తమ ఇద్దరిని పలిపించి మాట్లాడి షాపు తీయడానికి వీలు లేదు, తీసిన యడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు అని,ఇరువురిని బైండోవర్ చేసుకున్నారని ఆమె గుర్తు చేశారు.అప్పట్లో షాపుకు సంబంధించిన తాళం చెవి చెరొకటి ఇచ్చారని, అప్పటి నుంచి తాను షాపు వైపు వెళ్లడం లేదన్నారు.కాగా ఈ నెల 2వ తేదిన ఇంట్లోకి సరుకుల నిమిత్తం బజారుకు వెళుతుండగా మా షాపు తెరిచి ఉండడం చూశానని, రామకోటయ్య తో గొడవ పడడం ఇష్టం లేక పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేశానని, న్యాయం చేయాలని సుజాత కోరింది.



## బాల త్రిపుర సుందరి దేవిని దర్శించుకున్న డిల్లీ డీసీపీ



అగ్ని న్యూస్, త్రిపురాంతకం (మార్చి 03): శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి దేవస్థానము మరియు శ్రీమత్ బాల త్రిపుర సుందరి దేవి అమ్మ వార్ల ను డిల్లీ డీసీపీ డాక్టర్ రాంగోపాల్ నాయక్ (ఐపిఎస్) సోమవారం దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి,వేద ఆశీస్సులు అందించారు. ఆలయ చరిత్ర,ప్రాశాస్త్యం వివరించారు.

## సాయి సాధన చిట్ నిర్వాహకులపై చర్యలు తీసుకోండి



- సిఎం చంద్రబాబు ను కలిసిన బాధితులు
- తప్పులకు పాల్పడిన వారిని వదలిపెట్టం అని హామీ ఇచ్చిన సిఎం

(అగ్ని ప్రతినిధి, అమరావతి)నరసరావుపేట కు చెందిన సాయి సాధన చిట్ ఫండ్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని అని బాధితులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఏపీ సచివాలయం నుంచి ఇంటికి వెళుతున్న సమయంలో ఉండవల్లి నివాసం వద్దకు తరలివచ్చిన చిట్ ఫండ్ బాధితులను చూసి సీఎం చంద్రబాబు వారి వద్దకు వెళ్ళారు. సాయి సాధన అనే చిట్ ఫండ్ సంస్థ తమను మోసం చేసిందని నరసరావుపేట కు చెందిన బాధితులు సీఎం కి వివరించారు.సుమారు 600 మంది ఈ ఘటనలో నష్టపోయామని తెలిపారు.కష్టపడి సంపాదించుకుని హొదాచుకున్న మొత్తాన్ని చిట్ ఫండ్ యాజమాన్యం చేసినహొమోసం కారణంగా పోగొట్టుకున్నామనిహొఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన సిఎం చంద్రబాబు, వారికి ధైర్యం చెప్పారు.ప్రభుత్వ పరంగా తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకుని, బాధితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.



# ఏపీ శాసనసభలో ఎమ్మెల్యేలకు సీట్ల కేటాయింపు



(అగ్ని ప్రతినిధి, అమరావతి)ఏపి అసెంబ్లీ సభలో సీట్ల కేటాయింపుపై డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు సోమ వారం ప్రకటన విడుదల చేశారు. ట్రెజరీ బెంచ్ ముందు వరుసలో ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, మంత్రులకు సీట్ల కేటాయించారు. అనంతరం చీఫ్ విప్, విప్ లకు సీట్లను కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. సీనియారిటీ ప్రాతిపదికన ఎమ్మెల్యేలకు సీట్ల కేటాయింపు జరిగింది. మాజీ ముఖ్యమంత్రిగా, వైకాపా శాసనసభా పక్షనేత గా జగన్ కు ప్రతిపక్ష బెంచి లో ముందు వరుస లో సీట్ కేటాయించారు.

... Enter to Learn - Leave to Serve ...
AKVK ONGOLE
ఆంధ్రకేసరి విద్యాకేంద్రం
జూనియర్, డిగ్రీ & పి.జీ. కళాశాల
(విద్యాభారతి అఖిల భారతీయ శిక్షా సంస్థాన్, న్యూఢిల్లీకి అనుబంధము)
ఆర్.టి.సి. బస్టాండ్ దగ్గర, అంజయ్య రోడ్, ఒంగోలు. www.akvk.in
ఫోన్ : 08592-233077, 221349, సెల్: 83310 41187, 88, 89




PRIVATE COLLEGE

| ఇంటర్మీడియట్ కోర్సులు | | డిగ్రీ కోర్సులు | | పి.జి. కోర్సులు |
|---|---|---|---|---|
| M.P.C | C.E.C | B.Sc | B.C.A | M.Sc |
| Bi.P.C | H.E.C | B.Com | B.A | M.Com |
| M.E.C | M.L.T | | | |

ANU Distance Education
HOSTEL Facility Available
BUS Facility Available

**ఎగ్జిక్యూటివ్ కమిటి**

అధ్యక్షులు : శ్రీ మండవ నాగేశ్వర రావు
ఉపాధ్యక్షులు : డా.లక్కిరెడ్డి సునీల్ కుమార్ రెడ్డి
కార్యదర్శి : శ్రీ పల్లాపు చెంచురామయ్య
సహకార్యదర్శి : డా. అబ్బరాజు అమృతవల్లీ దేవి
కోశాధికారి : శ్రీ కొందూరు రాజేష్
సభ్యులు : శ్రీ తడికమళ్ళ హరిప్రసాదరావు
శ్రీ మక్కపాటి వెంకటేశ్వరరావు
శ్రీ కాలే మస్తాన్ రావు
శ్రీ శింగోతు ఏడుకొండలు

**జనరల్ బాడీ మెంబర్లు**

శ్రీ కొల్లా దశపతిరావు
శ్రీ బాలు సుబ్బారావు
శ్రీ ముప్పూరి చంద్రశేఖర్
డా. చిన్ని హిమబిందు
డా. సూర పెంచల రెడ్డి
శ్రీ కోలగట్ల వెంకటేశ్వర రెడ్డి
శ్రీ కాళంరాజు రామకృష్ణ
శ్రీ వెన్నెల శ్రీనివాసరావు
శ్రీ వరదా ఓబులేసు
శ్రీ నల్లమల్లి కోటిసూర్యనారాయణ
శ్రీ అల్లమనేని నాగేశ్వరరావు
శ్రీ నారిపెద్ది గోపాలరావు
శ్రీ గుడిపూడి సుబ్బారావు
శ్రీ బత్తిన మహేష్
డా. కొమ్మి నరసింగరావు
శ్రీ చిలమకూరి వేంకట రామకృష్ణారావు
డా. గాలి లక్ష్మీసుధారాణి
శ్రీ పరుచూరి వెంకట రంగనాథం
శ్రీ చక్కా తిరువాయి కుమార్
శ్రీ పాటోలు ఈశ్వరయ్య
శ్రీ శిఖాకొల్లి సాంబశివరావు
శ్రీ రావినూతల రామప్రసాద్ (కళాశాల ఆడిటర్)

President : Sri Mandava Nageswara Rao
Secretary & Correspondent : Sri Pallapu Chenchu Ramaiah
Treasurer : Sri Condoor Rajesh
Vice President : Dr. L. Suneel Kumar Reddy
Joint Secretary : Dr. Abbaraju Amrutha Valli Devi
Principal : Sri K. Venkateswara Reddy

V GROW DEVELOPERS
సిరి క్షేత్రం



తక్కువ పెట్టుబడి.. ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...
60 ఎకరాల విస్తీర్ణంలో
గజం కేవలం 746/- రూపాయిలు మాత్రమే
మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్
మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822
30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.
కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)